కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- బాధిత కుటుంబానికి రూ.2 లక్షల బీమాచెక్కు అందజేత
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి

హన్వాడ, జూన్ 3 : బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఎల్లబాయితండా పంచాయతీ పరిధిలోని కొత్తతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సమ్యం కొన్నిరోజుల కిందట పాముకాటుకు గురై మృతి చెందాడు. ఆ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ రూ.2లక్షల బీమాచెక్కును సోమవారం జిల్లా కేం ద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ల క్ష్మారెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎం పీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. భవిష్యత్‌లో వారి కుటుంబానికి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మండలంలో ఎం తో మందికి సీఎం స హాయనిధి నుంచి డబ్బులు ఇప్పించామన్నారు. రూ.లక్ష నుంచి రూ.10లక్షల వరకు కూడా చెక్కులు ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, ఎంపీపీ బాలరాజు, నాయకులు చెన్నయ్య, అన్వర్, రాఘవులు, నరేందర్ పాల్గొన్నారు.

అనాథలకు అండగా ఉంటాం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జూన్ 3: అనాథల సంక్షేమానికి అండగా ఉంటామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండలోని అనాథ శరణాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా అనాథ విద్యార్థులకు పండ్లు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో పదేళ్లలో పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మ న్ రాజేశ్వర్ గౌడ్, ఎం పీపీ సుధాశ్రీ, కౌన్సిలర్ వనజా, శివరాజ్, రవీందర్‌గౌడ్, కౌన్సిల ర్ శ్రీనివాస్‌రెడ్డి, గోపా ల్ యాదవ్, సత్యంయాదవ్, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి

చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

ధన్వాడ, జూన్ 3: కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ పేట జిల్లాఅధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ధన్వాడ మండలం కిష్టాపూర్‌కు చెందిన కార్యకర్త బుచ్చయ్య కొన్నిరోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడిమృతి చెందాడు. ఆయనకు బీఆర్ఎస్‌పార్టీ సభ్యత్వం ఉండడంతో మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును సోమవారం జిల్లా కేం ద్రంలోని పార్టీ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు వారు అందజేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, గండిబాల్‌రాజ్, శ్రీనివాసులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

బుచ్చయ్య కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, జూన్ 3: ఈనెల 8న జిల్లాలోని నారాయణపేట, కొస్గి కోర్టుల్లో నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ సోమవారం ప్రకటనలో తెలిపారు. లోక్‌అదాలత్‌ల ద్వారా కక్షిదారుల కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం దొరుకుతుందన్నారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగకుండా ప్రశాంత జీవనాన్ని కొనసాగించాలన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, వివాదాలను విడనాడి మెరుగైన సమాజాన్ని నిర్మించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లు కలిపి మొత్తం 6,500 కేసులలో 90 నుంచి 100శాతం కేసులు పరిష్కరించుకునేలా పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు.

భర్తపై కేసు నమోదు

తిమ్మాజిపేట, జూన్ 3 : తన భర్త వేధిస్తున్నాడంటూ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి కథనం మేరకు మండలంలోని హనుమాన్ తండాకు చెందిన శారదను అమడాలకుంటతండాకు చెందిన లక్ష్మణ్‌కు 18 సంవత్సరా ల కిందట వివాహమైంది. అనంతరం శారద సోదరిని కూడా లక్ష్మణ్ వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో భర్త వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. లక్ష్మణ్ మరో వివాహం చేసుకుంటానని, దూషిస్తున్నాడని, ఇంట్లోంచి ఇద్దరినీ గెంటేసినట్లు ఎస్సై తెలిపారు. శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-327729-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అమరుల త్యాగఫలితమే.. తెలంగాణ రాష్ట్రం

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ టౌన్, జూన్ 3: అమరుల త్యాగఫలితం, కే సీ ఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టిన దశాబ్ది మూడురోజుల ఉత్సవాల ముగింపురోజు సో మవారం మక్త ల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మక్తల్ టౌన్ అధ్యక్షుడు చిన్న హనుమంతు అధ్యక్షతన ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. మక్తల్ ప్రభుత్వ దవాఖానలో పార్టీ కార్యకర్తలతో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వలస పాలకుల చేతుల్లో తెలంగాణ రాష్ట్రం అన్యాయానికి గురైన సందర్భాన్ని చూసిన కేసీఆర్, పోరాడి వారి నుంచి తెలంగాణను సాధించి, తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన తెలంగాణ గాంధీగా కేసీఆర్‌ను పిలుచుకుంటున్నామన్నారు. మోసపూరిత హామీలతో పాలన చేస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసిందన్నారు. రైతులను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ నాయకులకు, పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు రాములు, మొగులప్ప నాయకులు జుట్ల శంకర్, గాల్ రెడ్డి, అన్వర్, హుస్సేన్, నరసింహారెడ్డి, రాజు, శివారెడ్డి, ఈశ్వర్, సాగర్, అ శోక్‌గౌ డ్, బాలప్పా, శ్రీని వాస్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కౌంటింగ్‌కు భారీ భద్రత

- నేడు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్
- 485 మంది పోలీసులతో మూడంచెల రక్షణ
- పోలీసు సిబ్బందితో ఎస్పీ హర్షవర్ధన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జూన్ 3: మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసిందని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పోలీసు సిబ్బందితో బందోబస్తుపై ఎస్పీ సమావేశం ఏర్పాటు చేశారు. బండమీదిపల్లిలోని పాలమూరు యూనివర్శిటీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఈ ఓట్ల లెక్కింపునకు 485 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో ఉంటారని తెలిసారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ జరగాలని, అందుకు పోలీసు అధికారులు, సి బ్బంది కృషి చాలాముఖ్యమన్నారు. లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సూ చించారు. ప్రజలు, పార్టీల నా యకులు పోలీసులకు సహకరించాల ని కోరారు. భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని సి బ్బందిని ఆ దేశించారు. లెక్కింపు కేంద్రం వద్ద 144 సెక్ష న్ అమలు ఉంటుందని హెచ్చరించారు.

సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్ కుమార్, మహబూబ్‌నగర్ టౌన్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, నారాయణపేట డీఎస్పీ లింగయ్య, డీటీసీ డీఎస్పీ నర్సింహులు, సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్, హోంగార్డులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో భారీ వర్షం

- నేలకొరిగిన చెట్లు, కరెంటు స్తంభాలు
- మక్తల్‌లో వేపచెట్టుపై పడిన పిడుగు
- వర్షాలతో రైతన్న హర్షం

దేవరకద్రలో పొలంలో నేలకొరిగిన కరెంట్ స్తంభం

ధన్వాడలో రోడ్డుపై నిలిచిన వర్షంనీరు

దేవరకద్ర : నాగారంలో ఒరిగిన స్తంభం



కేశవనగర్‌లోని వేపచెట్టుపై పిడుగుపడిన దృశ్యం

దేవరకద్ర, జూన్ 3 : మండలంలోని ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. దీంతో మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కాగా సోమవారం మధ్యాహ్నం వరకు విద్యుత్ స్తంభాలు విద్యుత్ సిబ్బందితో మరమ్మతులు చేయించి విద్యుత్‌ను పునరుద్ధరించినట్లు ఏఈ తెలిపారు. మండలంలో రాత్రి 37.6 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ఇల్లమధ్యన వేపచెట్టుపై పడిన పిడుగు

మక్తల్ టౌన్, జూన్ 3: ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలోనే వేపచెట్టుపై పిడుగుపడిన ఘటన మక్తల్ మున్సిపాలిటీలోని కేశవనగర్‌లో చోటు చేసుకున్నది. కౌన్సిలర్ రాములు అందించిన సమాచారం ప్రకారం.. ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తూ, రాత్రి 10గంటల సమయంలో కేశవనగర్‌లోని వేపచెట్టుపై పెద్ద శబ్దంతో పిడుగుపడింది. దీంతో వేపచెట్టు కొమ్మ చీల్చుకుపోయింది. తెగి పడిన కొమ్మ ఇండ్లపై పడడంతో సర్వీస్ వైర్లు తెగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిం ది. పిడుగుపడిన ప్రదేశం ఇం డ్ల మధ్యనే అయినప్పటికీ ఎవరికీ ఎలాంటి నష్టం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

వర్షంతో రైతన్న హర్షం

మరికల్/ ధన్వాడ, జూన్ 3: ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు మరికల్, ధన్వాడ మండలాల్లో భారీ వర్షం కురిసింది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లపై వర్షం నీరు నిలిచింది. జిల్లాలోనే అధికంగా మరికల్ మండలంలో 89మీ.మీటర్ల వర్షం కురిసిందని జిల్లా అధికారులు తెలిపారు. వేసవికాలం ముగుస్తుండడం, వానకాలం ప్రారంభంలోనే భారీ వాన కురవడంతో రైతన్నలు హర్ష ం వ్యక్తం చేస్తున్నారు. ముందే పొలాలను చ దును చేసుకున్న రైతులు విత్తనాలు వేసేయోచనలో ఉన్నారు. ఉక్కపోతతో సతమతమైన ప్రజలు, వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.

మరికల్‌లో 89మి.మీ., మద్దూరులో 87.2 మి.మీ., నమోదు

ఊట్కూర్, జూన్ 3: నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి ఓ మోస్తరు నుంచి భారీగా వర్షం కురిసింది. సోమవారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వానకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో అత్యధికంగా మరికల్ మండలంలో 89 మి.మీ. వర్షం కురిసింది. మద్దూరు 87.2మి.మీ., నర్వ 68.2 మి.మీ., నారాయణపేట 64.6మి. మీ., ఊట్కూర్ 53.8మి.మీ., ధన్వాడ 43.4మి. మీ., మాగనూర్, 43.2మి.మీ., దామరగిద్ద 42.6మి.మీ., కృష్ణ 42.4మి.మీ., మక్తల్ 38.6మి మీ., కోస్గి 17.6మి మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

సమ్మర్ క్యాంపులతో క్రీడాకారులకు ప్రోత్సాహం

- రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్

లోగోను ఆవిష్కరిస్తున్న అతిథులు

జడ్చర్లటౌన్, జూన్3: వేసవి క్రీడాశిక్షణ శిబిరాలతో క్రీడాకారులకు ప్రోత్సాహం అందుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ల యన్ నటరాజ్ అన్నారు. జడ్చర్ల మినీస్టేడి యం మైదానంలో ఫ్లైవాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అథ్లెటిక్స్ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా నటరాజ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అదే విధంగా ఫ్లైవాక్ అసోసియేషన్ అసోసియేషన్ ఎంపిక అనంతరం లోగోను ఆవిష్కరించా రు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు న యీమొద్దీన్, వాకర్స్ అసోసియేషన్ స భ్యులు జమీలాబేగం, దేవదానం, బుచ్చిరె డ్డి, పీఈటీలు కృష్ణయ్య పాల్గొన్నారు.

ఘనంగా హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

మూసాపేటలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

మూసాపేట, జూన్ 3 : మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన సందర్భంగా మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జానంపేట ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా పాలమూరు పట్టణంలోని ఏనుగొండ అనాథ ఆశ్రమంలో పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, బీఆర్ఎస్ నాయకులు శివరాములు, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అవస్థ

కోస్గి, జూన్ 3 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కోస్గిప్రభుత్వ దవాఖానలో బీఆర్ఎస్ కోస్గి మండల నాయకులు రో గులకు పండ్లు పం పిణీ చే శారు. ఈ సందర్భంగా గ్రంథాలయ మాజీ చైర్మ న్ శాసం రామకృష్ణ మా ట్లాడుతూ పదేండ్లక్రితం తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభు త్వ ఆరునెలల పాలనలో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీఎంసొంత జిల్లాలోనే బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్సీని గెలుపొందిందని, పట్టభద్రుల ఎమ్మెల్సీని కూడా కైవసం చేసుకుంటుందన్నారు. అనంతరం సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు జ న్మదిన వేడుకలను శాసం రామకృష్ణ ఇంట్లో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌చేసి నాయకు లు తినిపించుకున్నారు. హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, వెంకట్ నర్సింలు, అనంతయ్య, నీలప్ప, సాయ ప్ప, సుభాశ్, పకీరప్ప, వెంకటయ్య, హన్మంతు ఉ న్నారు.

కోస్గిలో కేక్ కట్ చేస్తున్న శాసం రామకృష్ణ

వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ఊట్కూర్, జూన్ 3: జిల్లావ్యాప్తంగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు జెడ్పీ సీఈవో జ్యోతి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె మండల కేంద్రాన్ని సందర్శించి, పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వర్షంనీరు రోడ్లపై నిలువకుండా గుంతలను మట్టితో పూడ్చివేయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్ లీకేజీలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్లాస్టిక్ నియంత్రణ చర్యలో భాగంగా వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 3000 జనాభా దాటిన అన్ని గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొమ్మిది రోజుల పాటు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీఎం నిర్మల పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న మూసాపేట వైస్ఎంపీపీ రవీందర్‌రెడ్డి తదితరులు

మండల కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు

మండలాలకు పుస్తకాల పంపిణీని ప్రారంభిస్తున్న డీఈవో

నారాయణపేటరూరల్, జూన్ 3: పేట జిల్లా కేంద్రంలోని పుస్తకాల గోడౌన్ నుంచి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను వివిధ మండలాల ఎంఆర్‌సీలకు సోమవారం నుంచి పంపిణీని ప్రారంభించినట్లు డీఈవో అబ్దుల్‌గని తెలిపారు. పేట జిల్లాకు 3లక్షల 90వేల పాఠ్యపుస్తకాలు అవసరం కాగా, 3లక్షల 75వేల పుస్తకాలు అందాయని, పాఠశాలలు ప్రారంభంలోపే అన్ని మండలాలకు పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, డీఎస్‌వో భానుప్రకాశ్, సాయినాథ్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

నారాయణపేట టౌన్, జూన్ 3: పిల్లలు చిన్నతనం నుంచే తమకు నచ్చిన క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని గాయకుడు నర్సింహులు అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం(అథ్లెటిక్స్, ఫుట్‌బాల్) ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, ఫుట్‌బాల్ కోచ్ శ్రీలత, వెంకటప్ప, కనకప్ప, రామకృష్ణ, లక్ష్మన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

హెచ్ఎంలను బాధ్యులను చేయడం సరికాదు

పాలమూరు, జూన్ 3: రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించడం, సుందరంగా తీర్చిదిద్దడం సంతోషదాయకమని దీనిని పీఆర్‌టీయూటీఎస్ స్వాగతిస్తున్నదని జిల్లాఅధ్యక్షుడు నారాయణగౌడ్ తెలిపారు. అలాగే ఈ పనులు జరుగుతున్న క్రమంలో వేసవిసెలవుల్లో ఉన్న హెచ్ఎంలు వివిధ పనుల పూర్తి కొరకు సహకరిస్తున్నప్పటికీ పూర్తిగా బాధ్యులను చేసి వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేయడం సరికాదని జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి రఘురాంరెడ్డి పేర్కొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

నారాయణపేటరూరల్, జూన్ 3: పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా రెండు పరిక్షా కేంద్రాలు శ్రీసాయి స్కూల్, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. తెలుగు, ఉర్దూ పరీక్షలకు 133 మంది విద్యార్థులకు, 109 మంది పరీక్షకు హాజరయ్యారు. 24మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలన్నీ ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో అబ్దుల్‌గని, పరీక్షల విభాగం అధికారి రమేశ్‌శెట్టి తెలిపారు.

పాఠశాలల పనులు పూర్తి చేయాలి

హన్వాడ జూన్ 3: అమ్మ అదర్శ పాఠశాలలకు ఎంపికైన వాటికి పనులను త్వరగా పూర్తి చేయాలని డీఆర్‌డీఏ పీడీ నర్సిములు అ న్నారు. సోమవారం మండలంలోని కొత్తపేట, టంకర, ఏనమీదితండా, సల్లోనిపల్లిలోని పాఠశాలలను పరిశీలించారు.వీరివెంట ఏపీఎం సుదర్శన్, ఎంఈవో రాజునాయక్, ఎంపీడీవో యశోదరమ్మ పాల్గొన్నారు.

మత్స్యసహకార సంఘాలకు ఎన్నికలు

పాలమూరు, జూన్ 3: మహబూబ్‌నగర్ జిల్లాలో మత్స్యసహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార శాఖ అధికారి పద్మ తెలిపారు. జిల్లాలోని 8 సహకార సంఘాలకు జూన్ 6వ తేదీ నుంచి 28వ తేదీలోగా ఈ ఎన్నికలు పూర్తి చేస్తామన్నా రు. మరో కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు, గొర్రెల సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి త్వ రలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు పూజలు

దేవరకద్ర, జూన్ 3 : మండలంలోని బస్వాయిపల్లిలో బొడ్రాయి, గ్రామదేవతలకు ద్వితీయ వార్షిక పూజలు సోమవారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రత్యేక పూజాధికార్యక్రమాలతో పాటు బొడ్రాయికి అభిషేకం భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం

మక్తల్ టౌన్, జూన్ 3: సైకిల్ తొక్కడం వల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, జిల్లా సైకిల్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం అన్నారు. ప్రపంచసైకిల్ డేను పురస్కరించుకొని సోమవారం ఉదయం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుంచి మక్తల్ పురవీధుల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. 3వ తేదీ నిర్వహించాల్సిన జిల్లా సైకిల్ పోటీలు వర్షం కారణంగా వాయిదా వేశామని, త్వరలోనే నిర్వహణ తేదీని ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో బి.రూప, రమేశ్ కుమార్ పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

భూత్పూర్, జూన్ 3 : క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని ప్రోగ్రాం ఆఫీసర్ డా.సంధ్యాకిరణ్మయి అన్నారు. సోమవారం మండలంలోని తాటికొండలో మత్స్య సహకార భవనంలో క్షయవ్యాధి శిబిరాన్ని నిర్వహించామని సీహెచ్‌వో అయూబ్‌ఖాన్ తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ రబ్బు, సూపర్‌వైజర్లు యాదమ్మ పాల్గొన్నారు.

హింసాత్మక ఘటనలకు పాల్పడితే చర్యలు

మహ్మదాబాద్, జూన్ 3: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే చట్టారీత్యా కఠిన చర్యలు ఉంటాయని మహ్మదాబాద్ ఎస్సై శేఖర్‌రెడ్డి సోమవారం ప్రకటనలో హెచ్చరించారు.

పాలిసెట్‌లో రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు

పాలమూరు, జూన్ 3: సోమవారం విడుదలైన పాలిసెట్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ మోనప్పగుట్టకు చెందిన జి.భవిత రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించిందని కోఆర్డినే